Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 80 పేజీలు 8 వెల : 5 బుధవారం 10 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం

దిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. మొత్తం 781 మంది సభ్యులకుగాను 767 మంది పార్లమెంట్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉప రాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ చేశారు. ఉపరాష్ట్రపతి కోటా విజయానికి కావాల్సిన ఓట్లు 377 కాగా.. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు, సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. 14 మంది ఎంపీలు గైర్హాజరయ్యారు. పోలైన మొత్తం ఓట్లలో 15 చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్టు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు.భారత 17వ ఉప రాష్ట్రపతిగా ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. తమిళనాడు నుంచి ఉప రాష్ట్రపతి పీఠం అధిష్ఠించనున్న మూడో వ్యక్తిగా రాధాకృష్ణన్ గుర్తింపు పొందారు.

# రాధాకృష్ణన్‌కు చంద్రబాబు, పవన్ అభినందనలు



అమరావతి: భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికై-నసీపీ రాధాకృష్ణన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జాతికి సేవ చేసేందుకు వచ్చిన అవకాశంలో ఆయన విజయం సాధిస్తారని నమ్ముతున్నట్లు సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటంలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. భారత ఉపరాష్ట్రపతిగా ఎన్ని-కై-నందుకు సి.పి.రాధాకృష్ణన్ కు ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవం, రాజనీతిజ్ఞత, ప్రజా సేవ పట్ల నిబద్ధత మన దేశాన్ని ఎంతో సుసంపన్నం చేస్తాయన్నారు. జ్ఞానం, గౌరవంతో ప్రజలకు సేవ చేయడంలో ఆయన గొప్ప విజయం సాధించాలని కోరుకుంటు-న్నట్లు-
నారా లోకేష్ తెలిపారు.ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవంతో దేశానికి సేవ చేస్తారని అన్నారు.

# ఎపిలో పిడుగులతో కూడిన వర్షం

## రానున్న మూడ్రోజులు అప్రమత్తం



అమరావతి: ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులపాటు- పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయిన వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవి ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలు చోట్ల ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందించారు. పిడుగుపాటు-, భారీ వర్షాలు నేపథ్యంలో గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని సూచించారు. ఇక తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో.. భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడ వద్దని ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రకార్ జైన్ సూచించారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన

జగన్ ప్యాలెస్ నుంచి బయటకు వస్తే మంచిది

నేటి అనంత సభ ఏర్పాట్లు పరిశీలించిన అనిత

సీమలో వైకాపా కనుమరుగేనన్న కేశవ్



2లో..



2లో..

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి

కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



2లో..

హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్



## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

### తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

న్యూఢిల్లీ: భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి.



2లో..

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



2లో..

## వేగంగా శాసనమండలి పునరుద్దరణ పనులు

పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి



2లో..



2లో..

## నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

వరుసగా మంత్రుల రాజీనామాలు

ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా

దేశం విడిచేందుకు

ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు




## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఎసిబి

గవర్నర్ అనుమతి కోరే అవకాశం

2లో..

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

హైదరాబాద్: గ్రూప్–1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ పక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్–1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక పక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి–కై–న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ–జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు– జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ–జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



హైదరాబాద్,:టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్–1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్–1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు–న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్–1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్–1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ–వాల్యుయేషన్ లేదా రీ–మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్

చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

**పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్ధరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ– చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్అండ్ బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

ఖాట్మాండు:బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు– చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు– వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు– సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷–లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు– తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు– మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు– ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు– వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు– మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు

సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు– వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన



అనంతపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. అంతేగానీ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బుధవారం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సభా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు– చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 6 వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు– చేసినట్లు– తెలిపారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతోపాటు– వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు. అరాచకం, విధ్వంసానికి జగన్.. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో వైకాపా పూర్తిగా పట్టుకోల్పోయిందని చెప్పారు. అనంతపురంలో బుధవారం 'సూపర్ సిక్స్–సూపర్ హిట్' విజయోత్సవ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది. గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

చేశామని పయ్యావుల తెలిపారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ–సీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

హైదరాబాద్: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు– చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷–పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷–పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు–, షామియానా తదితర ఏర్పాట్లు– చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్పూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు– తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు– చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు– ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

# సంఘ్‌తో ఆరంభమైన రాజకీయ జీవితం

**బిజెపిలో అత్యంత సీనియర్‌గా..నమ్మకస్తుడిగా పేరు**

**రాధాకృష్ణన్ ను ఎంపిక చేసి..గెలిపించిన ఎన్‌డిఎ**

న్యూఢిల్లీ: బలమైన సంఘ్ నేపథ్యమున్న తమిళనాడు నేత సి.పి.రాధాకృష్ణన్ భారత 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. ధన్‌ఖడ్ రాజీనామాతో ఏర్పడిన ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి భాజపా ఆయన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించింది. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో సి.కె.పొన్నుస్వామి–జానకి దంపతులకు రాధాకృష్ణన్ జన్మించారు. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ–సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత భాజపాను స్థాపించడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ– చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. డీఎంకే నేత రామనాథన్‌ను నాడు ఓడించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గెలిచిన ముగ్గురు భాజపా ఎంపీల్లో రాధాకృష్ణన్ కూడా ఒకరు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రెండు సార్లు అటల్ బిహారీ వాజ్‌పేయీ సర్కారులో కేంద్ర మంత్రి అవకాశం త్రుటిలో చేజారింది. నాటి ప్రధానికి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. భాజపా తమిళనాడు శాఖకు ఆయన 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవలను గుర్తించిన మోదీ సర్కారు 2023లో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు. కానీ, జులైలో ఆయన్ను మహారాష్ట్రకు పూర్తి స్థాయి

గవర్నర్‌గా నియమించారు. మిగిలిన రాష్ట్రాల బాధ్యతలను ఇతరులకు అప్పగించారు. ఆయన కాలేజీ సమయంలో టేబుల్ –టెన్నిస్ ఛాంపియన్. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తి చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడం అధికార ఎన్డీయేను ఇబ్బందికి గురి చేసింది.ఈ నేపథ్యంలో పార్టీకి అత్యంత నమ్మకస్తుడైన రాధాకృష్ణన్‌ను ఆ స్థానం భర్తీ చేసేందుకు ఎంపిక చేశారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి



న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ– అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ–లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు– మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ–వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు– ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు– అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు–, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఫార్ములా ఈ–కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు– సమాచారం. ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ–ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు– ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ–ఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది.

# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

హైదరాబాద్: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు– చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷–పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷–పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు–, షామియానా తదితర ఏర్పాట్లు– చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్పూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు.

నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు– తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు– చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు– ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

ఉత్తేజిత దినపత్రిక


# నానో యూరియాని సద్వినియోగం చేసుకోగలరు

**రైతులకు అందుబాటులో ఉన్నాయి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





పత్తికొండ సెప్టెంబర్ 9 మంగళవారం మండలంలోని హొసూరు గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం కర్నూలు నుంచి వ్యవసాయ అధికారి ఎం వెంకట రంగారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గ్రామంలో యూరియా కొరకు రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు కానీ యూరియా వాడగాని తగ్గించి నానో యోరియా వాడడం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుంది నానో యూరియా వాడకం వలన పంటపై పిచికారి చేసుకోవడం వలన మొక్కలకి త్వరగా అందుతుంది పంటల పైన త్వరగా ప్రభావం చూపుతుంది యూరియా బస్తా ను వాడకం వలన రైతులు మొక్కల మొదల్లో వేయడం వలన భూమిలో కరిగి మొక్క లకు అందడానికి ఐదు నుంచి ఏడు రోజుల సమయం పడుతుంది దీనివలన వర్షాపాతం తగ్గినప్పుడు మరియు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన యూరియా ఆవిరైపోతుంది సరైన మోతాదు మొక్కలకి అందగా అధికంగా యూరియాని రైతులు పంట పొలాలకు చల్లుతున్నారు దీనిని నివారించుట కోసము నానో యూరియా రాష్ట్ర ప్రభుత్వము రైతులు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది ఒక ఎకరాకి 500 మిల్లీలీటర్లను 200 లీటర్ల నీటికి కలిపి పంటకు పిచికారి చేసుకోవడం వలన పంటపై త్వరగా ప్రభావం చూపుతుంది దీనిని ప్రభుత్వం రైతులకి వ్యవసాయ శాఖ తరపున సబ్సిడీ కింద పంపిణీ చేయడం జరిగింది 225/- రూపాయలు గల 500%మీ% డబ్బాను 165/- రూపాయలకి రైతులకు అందజేయడం జరిగింది అని రైతులకి తెలియజేశారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరని తెలుపడం జరిగింది

అలాగే పంటలు సాగు చేసుకునేటప్పుడు సస్యరక్షణ పద్ధతులపై మరియు క్రిమిసంహారకాలు వాడే విధానం పై పంట మార్పిడి పై విత్తనాల ఎంపికపై రైతులకు శిక్షణ నిర్వహించడం జరిగినది రైతులకి సాగు చేసే పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పంటలు సాగు చేసే కరదీపికని ప్రతి రైతు సేవ కేంద్రంలో అందుబాటులోకి తీసుకురావడం జరిగింది రైతులకి కావలసిన సమాచారం కొరకు ఈ కరదీపికని రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నది దీనిని రైతులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడం జరిగినది

ఈ కార్యక్రమంలో

మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటరాముడు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్ రైతు సేవ కేంద్రం సిబ్బంది మునిస్వామి హొసూరు గ్రామ రైతులు పాల్గొన్నారు A వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి పత్తికొండ

# బుట్టా రేణుక వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**వైద్యులు మెరుగైన వైద్య సేవలు రోగులకు అందిస్తున్నారు రాష్ట్రంలోనే డెలివరీలో**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 మంగళవారం మొదటి స్థానం వచ్చిందిపాత ఆసుపత్రిలో నుంచి పరికరాలు కొత్త ఆసుపత్రికి మారుస్తున్నారు హెచ్.డి.సి సభ్యులు ఎమ్మిగనూరు వంద పడకల ఆసుపత్రిలో పరికరాలు సరిగ్గా లేవని మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడడం సరికాదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్.డి.సి సభ్యులు రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్ లు పేర్కొన్నారు. స్థానిక ఆసుపత్రిలో వారు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుట్టా రేణుక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఇక్కడ సిబ్బంది లేరని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఆసుపత్రిలో ఎక్స్-రే లేదంటే నిన్నటి రోజునే 48 ఎక్స్-రే ఎలా తీస్తారని ప్రశ్నించారు. ఎక్స్-రే సమస్య ఉన్నది వాస్తవమే కానీ పాత ఆసుపత్రి నుండి కొత్త వంద పడకల ఆసుపత్రిలో పరికరాలు మర్చడం ద్వారా సాంకేతిక సమస్య వచ్చిందన్నారు. ఎక్స్-రే సిడి సమస్య వల్ల అది సెల్లో తీసి డాక్టర్ ముందుకు వివారించి, వారికి ఏదైతే సమస్య ఉన్నదో, దానికి ట్రీట్మెంట్ ఇస్తున్నారని తెలిపారు. ఇది తెలుసుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే గైనిక్ లో మొదటి స్థానం వచ్చిందని దీన్ని గురించి చెప్పకుండా మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. డాక్టర్లు ను అభినందించాలన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం బాగోలేదు అంటున్నారు అది కాంపౌండ్ వాల్ ఎత్తుకు పెంచడం జరుగుతుంది. త్వరలో ఆ పారిశుద్ధ్య సమస్య కూడా తీరుతుందన్నారు. మా ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి ఆస్పత్రి అభివృద్ధి గురించి, ఆసుపత్రిలో వైద్యుల గురించి, రోగుల గురించి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారని తెలిపారు. కేవలం వైసీపీ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు.

# సీఐ పై చర్యలు లేనట్టేనా?

**వినాయక నిమజ్జనం సందర్భంగా సీఐ బూటు కాళ్లతో తన్నడం**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 మంగళవారం పట్టణ సీఐ శ్రీనివాసులు ఇద్దరిని బూటు కాళ్ళతో తన్నిన విషయం అందరికీ తెలిసిందే. చూసిందే. సీఐ చేసిన అమానుష చర్య పై హిందూ సంఘాలు తీవ్ర నిరసన ఆందోళనలు చేశాయి. ప్రజలు కూడ నిరసించారు. సీఐ చేసిన దౌర్జన్యం పై నిరసన తెలపకుండా, బూటుకాళ్ళతో తన్నులు తిన్నవారికి పై జాలి లేకుండా కొందరు సీఐకి అనుకూలంగా, సీఐని విమర్శించిన వారిని లక్ష్యంగా పెట్టుకొని సోషియల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇదంతా సీఐ మెప్పుకోసం చేస్తున్నపని. సీఐ పోలీస్ స్టేషన్ లో తీవ్రంగా కొట్టడం తన పద్ధతిగా పెట్టుకున్నాడని గ్రహించి నేను వినాయకుడి పండుగకు మూడు రోజుల ముందుగా నిమజ్జన కార్యక్రమంలో ఎవ్వరిని పబ్లిక్ లో కొట్టవద్దని సమస్య సృష్టించిన వారిని స్టేషన్ కు తరలించాలని జిల్లా ఎస్పీ కి వ్రాతపూర్వకంగా తెలిపాను. నిర్వాహకులను వెదవల్లారా అని మైకు లో తిట్టడం, అనేక ప్రాంతాల్లో నిర్వాహకులను కొట్టడం జరిగింది. గాయపడిన ఒకరిని కర్నూలు కి తరలించారు. ఇంత జరగగా సీఐ జరగబోయే మత కల్లోలాలను ఆపేందుకు అలా చేశాడని సమర్థించుకోవడాన్ని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇదొక రాజకీయ నాయకుడి అండతో జరుగుతున్న వ్యవహారమని హిందువులు.. చర్చించుకుంటున్నారు. సీఐ పై ఉన్నతాధికారులు ఇంకా చర్యలు తీసుకోకపోవడం విచారించదగ్గ విషయం. విజయవాడ లో నిమజ్జనం సందర్భంగా ఒక ఎస్సై అసభ్యంగా మాట్లాడాడని ప్రసారం అయిన వెంటనే ఆ ఎస్సై పై అక్కడి పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకొన్నారు. ఇక్కడ సీఐ శ్రీనివాసులు నిమజ్జన నిర్వాహకులను బూటు కాళ్ళతో తన్నినా, అమ్మనా బూతులు తిట్టినా ఇంతవరకు కనీస చర్యలు లేవు. సీఐ అమానుషంగా బూటు కాళ్ళతో తన్నిన వీడియో పై పాకిస్థాన్ జండాలు పెట్టి "పవర్ అఫ్ ఎమ్మిగనూరు ముస్లిమ్స్" అని వ్రాసి సోషియల్ మీడియాలో ప్రచారం చేసినవారి పై ఫిర్యాదు చేసినా ఇంతవరకు పోలీసు చర్యలు లేవు. పరిస్థితులు ఇట్లా ఉండగా సీఐ శ్రీనివాసులు పై ఇంకా ఆలస్యం చేయడం తప్పు. సీఐ పై కేసు నమోదు చేసి, సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

# ఎరువులు దొరకక రైతులు లైన్ లో

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఎమ్మెల్సీ మధుసుదన ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ఆదోనిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 మంగళవారం కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం దగ్గరకు రైతులు, పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు దీనమైన పరిస్థితిలో ఉన్నారని, రైతులకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని,యూరియా, ఎరువులు దొరకక రైతులు లైన్ లో నిలబడితే మంత్రిగారు ఎగతాళిగా బఫే కొరకు నిలబడ్డారని మాట్లాడుతారని, రైతులకు సరైన సమయంలో ఎరువులు దొరకక పంట పండించకపోతే మనకు తినడానికి తిండి కూడా దొరకదని, పండించిన పంటకు ఉల్లి,పొగాకు,మిరప పత్తి పంటలకు సరైన ధరలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని కుటుంబ ప్రభుత్వపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి

**ఆదోని శాసనసభ్యులు పార్థసారథి ను కలిసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు.**

**తుగ్గలి:ఉత్తేజిత న్యూస్:**



సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల ప్రమోషన్ ఛానల్ విషయంపై ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి ను మంగళవారం రోజున వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు పులిశేఖర్ ఆదోని నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే పార్థసారథి కు పూల మొక్కను అందజేసి శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పులిశేఖర్ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని వారు తెలియజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కు సంబంధించి ప్రమోషన్ ఛానల్ మరియు ప్రమోషన్స్ తో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కు వివరించారు. మాతోపాటు వచ్చిన ఇతర డిపార్ట్మెంట్ వాళ్లకు అందరికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని కాని మాకు ఇంతవరకు కనీసం ప్రమోషన్ ఛానల్ కూడా లేకపోవడం వలన మా వాళ్ళు తీవ్ర నిరాశ నిస్పృహ లో ఉన్నారని వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు. గత ఆరు సంవత్సరాలనుండి వర్క్ విషయంలో వెల్ఫేర్ అసిస్టెంట్స్ పాత్ర ఎనలేని విధంగా ఉందని,ప్రమోషన్ ఛానల్ విషయమై వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మరియు మహిళా పోలీస్ లు గత ఆరు సంవత్సరాల నుంచి నిరంతరాయంగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాము కానీ, ఇంతవరకు మాకు ప్రమోషన్ ఛానల్ కల్పించలేదు. దీనిమీద రాబోవు అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని వారు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో కర్నూల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ హనుమేష్,వెల్ఫేర్ అసిస్టెంట్స్ వీరేష్,లింగన్న,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు ను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 9 :**



సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లను సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ చైర్మన్ హోదాలో మాట్లాడుతూ డిప్యూటీ ఎస్పి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం వారు సూచించిన మేరకు కోస్టల్ పోలీస్ స్టేషన్ దుగ్గరాజు పట్నం కు సంబంధించిన కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మరమ్మత్తులకు, కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాలకు సంబంధించి నిధులను అందుబాటు మేరకు పరిశీలించి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ వెంట ఆధార్ కార్డు, బయోమెట్రిక్ కార్డు తీసుకొని వెళ్లేలా చర్యలు చేపట్టడంతో పాటు వారికి అవగాహన కల్పించాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తూపిలి పాలెం దుగ్గరాజపట్నం బీచ్ లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీసు అధికారులకు సూచిస్తూ దానికి అవసరమయ్యే నిధులను సమకూరుస్తామని తెలిపారు. మన రాష్ట్రానికి చెందిన బోట్లు గుర్తించడానికి వాటికి నిబంధనల మేరకు కలర్ కోడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మత్స్య శాఖ వారు కోస్టల్ సెక్యూరిటీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు అవసరం మేరకు సముద్రంపై అక్రమంగా చేపల వేట జరగకుండా జాయింట్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. తమిళనాడు నుండి మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో అక్రమంగా మన వైపు ఉన్న సముద్ర జలాల్లో చేపలు పట్టడం జరుగుతోందని అధికారులు తెలుపగా సదరు అంశం ప్రభుత్వం దృష్టికి పరిష్కార దిశగా తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రా%శీ%చ్ డిప్యూటీ ఎస్పీ జె వెంకటరమణ, డిప్యూటీ ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ జి. బాలిరెడ్డి, కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్ తిరుపతి అసిస్టెంట్ కమీషనర్ కె. విజయ కుమార్, కోస్ట్ గార్డ్ అధికారి పీ కే సురేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, మెరైన్ పోలీస్ అధికారులు మాలకొండయ్య, అంజి రెడ్డి, కృష్ణపట్నం పోర్ట్ కన్జర్వేటర్ బివిఎల్ నరసింహులు అధికారులుపాల్గొన్నారు.

# తుగ్గలి ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి



**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమల దేవి మంగళవారం రోజున తుగ్గలి ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఫుడ్ కమిషన్ మెంబర్ వైద్యాధికారులతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు చేయాలని,దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె వైద్యులకు తెలియజేశారు. అదేవిధంగా బాలింతలకు మరియు గర్భవతులకు అంగన్వాడీల ద్వారాన్ని సక్రమంగా పౌష్టికాహారాన్ని అందజేయాలని ఆమె తెలియజేశారు. వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలియజేశారు. గర్భవతులకు ఎటువంటి లోపాలు లేకుండా పౌష్టికాహారాన్ని అందజేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమర్నాథ్,రోజా రమణి,ప్రవీణ,మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు నాగమ్మ, వెంకటరమణయ్య,ఫార్మసిస్ట్ రమేష్,ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి, సిబ్బంది రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 09.**



నగరంలోని గాంధీభవన్ పరిసరాలతో పాటు, అలిపిరి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఉదయం పరిశీలించారు. గాంధీభవన్ లో బోరు మరమ్మతులు చేయించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేయించాలని భవన్ సభ్యులు కోరారు. కాలువల్లో చెత్త లేకుండా తొలగించాలని, బోరు మరమ్మతులు చేసి, మురుగునీరు వెళ్ళే పైపులైన్ బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాల వారు చెత్త చెదారం రోడ్ల పక్కన వేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, రేవతి, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మధు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీమతి బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ

**పట్టణంలోని కోసిగి రోడ్ లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 మంగళవారం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఈ కార్యక్రమంలో పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయరాజు,పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగేంద్ర, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, జిల్లా అంగన్వాడి సెక్రటరీ శారదమ్మ, మోనే హర్ష,2 వార్డ్ ఇంచార్జ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# టీటీడీ అన్నప్రసాద వితరణకు కూరగాయల దాతల సేవలు అపురూపమైనవి

### 24 మంది దాతలు 25 రకాల కూరగాయలు విరాళం

### కూరగాయల దాతలకు సన్మానం

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 09**

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఏనాడు ఏ కొరతా రాకుండా టీటీడీ నిరంతరాయంగా అన్నప్రసాద సేవలు అందించి వారి మన్ననలు సాధించడానికి తోడ్పడుతున్న కూరగాయల దాతల సేవలు అమూల్యమైనవి, అపురూపమైనవి అని టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి కొనియాడారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో త్వరలో రానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కూరగాయల దాతలతో మర్యాదపూర్వకంగా మంగళవారం సమావేశమైనారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, గత 18 నెలలుగా టీటీడీ మరింత నాణ్యమైన, రుచి కరమైన అన్నప్రసాదాలు అందిస్తూ, 96% మంది భక్తుల సంతృప్తిని టీటీడీ పొందగలిగిందని చెప్పారు. ఇటీవల అన్నప్రసాద వితరణ విస్తరణ చేసిన నేపథ్యంలో దాతలు మరింతగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. అన్నప్రసాదం విభాగం అధికారులు డైనమిక్



మ్యాపింగ్ ద్వారా వివిధ రకాల కూరగాయలను దాతల నుండి సేకరించాలని ఆయన ఆదేశించారు. "మైక్రో లెవెల్ ప్లానింగ్ అవసరమని, ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుకూలంగా దాతలు కూరగాయలు అందించేందుకు ప్రోత్సహించాలన్నారు. అలాగే దాతలతో వాట్సాప్ గ్రూప్ ప్రారంభిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని" అన్నారు. అంతకు మునుపు అన్నప్రసాదం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర కుమార్, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి ఎల్ ఎన్ శాస్త్రిలు మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో కూరగాయల విరాళాలు 2022లో 5.79% నుండి 2025లో దాదాపు 7% వరకు పెరిగాయని వివరించారు. ప్రస్తుతం దాతలు రోజుకు 25 రకాల కూరగాయలు, 6-7 టన్నులు విరాళంగా ఇస్తున్నారని, రాబోయే బ్రహ్మోత్సవాల సమయంలో రోజుకు 10 టన్నులు అవసరం ఉంటుందని తెలిపారు. అందుకు దాతలు సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తరువాత అదనపు ఈవో తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కూరగాయల దాతలను శ్రీవారి ప్రసాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదం ఏఈఓ శ్రీ శివశంకర్, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాస్, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి.

గోనెగండ్ల మండలంలోని పెద్దమరివీడు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టి.కె. బందేనవాజ్ గారి కార్ డ్రైవర్ గౌస్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు పాల్గొని గౌస్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దమరివీడు గ్రామ నాయకులు నరసన్న ఆచారి, చిన్న వెంకన్న, నగేష్, నబీ, షేక్షావలి, మహబూబ్, హరికృష్ణ, రఫీ, అన్వర్, దర్గల రఫీ, రామచంద్ర, లోకేష్ తదితరులు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి కాశి రెడ్డి, బి.సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, గోనెగండ్ల మండల ఉపాధ్యక్షుడు చికెన్ రాజా, జిల్లా మైనార్టీ కార్యదర్శి నదిముల్లా, మండల డాక్టర్ విభాగ అధ్యక్షులు కరీమ్, మండల సీనియర్ నాయకులు కె. మాబులి, గంజెల్ల మహమ్మద్ రఫీ, ముళ్ళ హుస్సేన్ వలి, హైదరాబాద్ వల్లి నాయకుడు మరియు పలువురు కార్యకర్తలు కూడా పాల్గొని వివాహ వేడుకలను విజయవంతం చేశారు.

# సెప్టెంబర్ 9వ తేదీ పత్రికా ప్రకటన కార్మికుల సమస్యల పరిష్కార మార్గం ఉద్యమాలే శరణ్యం

**ఎమ్మిగనూరు ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 09**

సిఐటియు నాల్గవ ఎమ్మిగనూరు మండల మహాసభ పిఎస్ రాధాకృష్ణ సిఐటియు జిల్లా అధ్యక్షులు పిలుపు ఎమ్మిగనూరు మండల సిఐటియు నాలుగవ మహాసభ పట్టణ కేంద్రంలో పద్మశాలి కళ్యాణమండపం నందు సిఐటియు మండల అధ్యక్షుడు పి గోవిందు అధ్యక్షతన జరిగింది మహాసభకు ముందు సిఐటియు పతాకావిష్కరణ సిఐటియు మండల నాయకురాలు కే శైలజ గారు సిఐటియు పథకాన్ని ఆవిష్కరించారు అనంతరం మహాసభల లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ గారు ఎందూరు మండల సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గం నేడు 40 కోట్ల మంది ఉన్నారని జూలై 9వ తేదీ భారత సమ్మెకు 25 కోట్ల మంది కార్మికుల సమస్యలపై పరిష్కారం కొరకు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు అయినప్పటికీ ఈ పోరాటాలను బిజెపి ప్రభుత్వం రాష్ట్ర





ప్రభుత్వం గుర్తించాలని సిఐటియు నాయకులు తెలిపారు నేటికీ ప్రభుత్వ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో కనీస వేతనాలు అందగా జీవన ప్రమాణాలు పడిపోయాయని కొనుగోలు శక్తి తగ్గిందని తెలిపారు నరేంద్ర మోడీ గారు విక్ సిత్తు భారత్ పేరుతో అలాగే రాష్ట్ర ప్రభుత్వం 20 47 పేరుతో రాష్ట్రాన్ని కార్మిక వర్గాన్ని పేదలు లేకుండా సమాజాన్ని నిర్మిస్తారు అని అబద్ధాలు చెబుతూ ఉన్న కార్మిక చట్టాలను రద్దు పరచడానికి కేంద్రము రాష్ట్రము కుట్రలు చేస్తుందని వీటిని కార్మిక వర్గం పోరాటాల ద్వారా సమ్మెల ద్వారా తిప్పికొట్టి కలగాలని పిలుపునిచ్చారు తక్షణమే కార్మికులు పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు హక్కు చట్టం గ్రాజువిటీ పెన్షన్ సౌకర్యం అసంఘటిత రంగ కార్మికులకు హమాలీ భవన కార్మికులకు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఈ రంగాలకు తగిన బడ్జెట్ కేటాయించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాల కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావా

లని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ సభ సమావేశాలలో అంగన్వాడి ఆశ మున్సిపల్ భవన కార్మిక ఆటో కార్మిక అ అసంఘటిత రంగనాయకులు బి శివలక్ష్మి ఎస్ నాగలక్ష్మి ఏ సురేష్ కే ఇస్మాయిల్ డి

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ





ఎమ్మెల్యే గీత జయసూర్య 8 మంది లబ్దిదారులకు రూ. 609,644 /- లక్షల చెక్కులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 9 :**



నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన 8 మంది లబ్దిదారులకు రూ. 609,644 /- లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని, ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లిసీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారుల వివరాలుమిడుతూరు మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామం జి వెంకటేశ్వర్ రెడ్డి కి రూ 86,870/-,లుమిడుతూరు గ్రామం, కె సత్యనారాయణరూ 48,333/-లు, విద్యపోగు రవి కి రూ 36,337/- లు మరియు (4) కటకం సత్యనారాయణకు రూ 1,40000/- లుసున్నం పల్లె గ్రామం కమతం వెంకటేశ్వరమ్మ కు రూ 44,223/-లు,తలముడిపి గ్రామం కె పెద్ద తిరుపతికి రూ 98,470/-లు,రోల్లపాడు గ్రామం ఉప్పరి బాల గుర్రప్పకు రూ 30,756/- లు,చెరుకు చెర్ల గ్రామం గద్దల మణెమ్మ కురూ 1,24,655/- లుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను, గ్రామాలలో ఉన్న లబ్ధిదారులకు ఇంటి దగ్గరికే వెళ్లి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, వంగాల శివరామరెడ్డి, కమతం రాజశేఖర్ రెడ్డి, వడ్డే జయరాముడు, స్వామి రెడ్డి, నాగేంద్ర, సర్వోత్తమ్ రెడ్డి, పల్చని మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంపై మీనమేషాలు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో



మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శు భ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి

హైదరాబాద్,:త్వరలోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్న ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసేలా సర్పంచ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. గ్రామాలపై అదేపనిగా పెత్తనం చేయకుండా సాగాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. ఇకపోతే గ్రామాల్లో సర్పంచ్ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థికభారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది.



# సోషల్ మీడియాపై నిషేధం..

కాఠ్‌మాండూ: నేపాల్‌లో పలు సామాజిక మాధ్యమాలపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ అక్కడి యువత చేపట్టిన ఆందోళన తీవ్ర హింసకు దారి తీసింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 19కి చేరగా.. 300 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో అక్కడ కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నేపాల్ హోంమంత్రి రమేశ్ లేఖక్ తన పదవికి రాజీనామా చేశారు. ఆ దేశ ప్రధాని కేపీ శర్మ ఓలి అధికారిక నివాసంలో జరిగిన అత్యవసర భేటీలో రాజీనామా లేఖను ప్రధానికి అందజేసినట్లు సమాచారం. మరోవైపు, యువత నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం పలు సోషల్ మీడియా యాప్‌లపై నిషేధం ఎత్తివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాపై నిషేధం, కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు నేపాల్ పార్లమెంట్ వద్దకు దూసుకొస్తున్న క్రమంలో భద్రతా దళాలు అడ్డుకోనేందుకుప్రయత్నించడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసులు కాల్పులు జరిపి ఆందోళనకారులను అదుపు చేయాల్సి వచ్చింది. వేల మంది యువతతో కాఠ్‌మాండు జనసముద్రంగా మారిపోయింది. పోలీసులు ప్రకటించిన నిషేధిత జోన్లను కూడా వారు లెక్కచేయలేదు. ఆందోళనకారులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేయడంతో పోలీసులు జల ఫిరంగులు, టియర్‌గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించారు. ఈ క్రమంలో 12 ఏళ్ల బాలుడు సహా 19మంది ప్రాణాలు కోల్పోయారు. తాజా

పరిణామాల నేపథ్యంలో రూపందేహి జిల్లా అధికార యంత్రాంగం బుట్వాల్, భైరహ్వాన్‌లలో కర్ఫ్యూ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

**ఉపరాష్ట్రపతి ఎన్నికకు రెడీ..**

**ఎన్డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..**

**ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి**

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**

**సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్**

**సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.

అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు-భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు-లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు. ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి.

# బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

**బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు**



హైదరాబాద్: బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండాతమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు-ఆగిపోయాయని చెప్పారు.

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# మస్క్, ట్రంప్ మద్దతుదారుల మధ్య చిచ్చు..!



నవంబరులో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. తొలిసారి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కంటే ఇప్పుడు వారి పట్ల సానుకూలత ప్రదర్శిస్తున్నట్టు అవగతమవుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు.

ఇమ్మిగ్రేషన్ అంశం అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పార్టీ... ఎలాన్ మస్క్ మధ్య చిచ్చు రేపుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు అమెరికా ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి ఉన్నారు. దాంతో వివాదం మొదలైంది. ఈక్రమంలో ఎలాన్ మస్క్ ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టి పోస్ట్ మరింత అగ్గి రాజేసింది. ధిక్కరించే మూరు?లను రిపబ్లికన్ పార్టీ నుంచి తొలగించాలని ఘాటుగా ట్వీట్ చేశారు. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఈ క్రమంలో తన కార్యవర్గంలోకి పలువుర్ని తీసుకుంటున్నారు. వీరిలో భారతీయ అమెరికన్లు సైతం ఉన్నారు. ఇప్పటివరకు ఐదుగురు భారతీయులను తన యంత్రాంగంలో నియమించారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శ్వేతసౌధం సీనియర్ పాలసీ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్‌ను ఎంపిక చేయడం విమర్శలకు దారితీసింది. నైపుణ్యం కలిగిన విదేశీ వృతినిపుణుల కోసం గ్రీన్‌కార్డుల విషయంలో ఉన్న పరిమితులను ఎత్తివేయాలని గతంలో శ్రీరామ్ డిమాండ్ చేశారు. దీంతో శ్రీరామ్ నియామకాన్ని ట్రంప్ మద్దతుదారుల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

దక్షిణాఫ్రికా పౌరుడైన ఎలాన్ మస్క్.. అమెరికాకు హెచ్-1బీ వీసాపై వలస వచ్చారు. ప్రతిభ ఎక్కడున్నా దానిని అందిపుచ్చుకోవాలని ఎప్పుడూ అంటూ ఉంటారు. "మీ టీమ్ విజయం సాధించాలంటే.. అద్భుతమైన ప్రతిభావంతులు ఎక్కడున్నా మన టీమ్‌లో చేర్చుకోవాలి" అని ఓ సందర్భంలో అన్నారు. భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి సైతం మస్క్ వాదనను సమర్ధిస్తారు. భారత్ నుంచి వలసవచ్చిన కుటుంబంలో జన్మించిన ఆయన... అమెరికా సంస్కృతిలో ఉన్న లోపాలను ఎత్తి చూపారు. లోటుపాట్లు ఉన్న ఈ కల్చర్ అత్యు త్తమ ఇంజినీర్లను తయారుచేయడం లేదని.. అందు కారణంగా దిగ్గజ సంస్థలన్నీ విదేశాల నుంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నియమించ కుంటున్నాయనే అర్థంలో విమర్శలు చేశారు. అయితే, రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ భిన్నంగా స్పందించా రు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా ఉన్నప్పుడు నిరుద్యోగిత రేటు 11 నుంచి 4 శాతానికి తగ్గిపోయింది.. విదేశీ ఉద్యోగులకు బదులు పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది... కొత్త ఉద్యోగాల కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్ రంగాల్లో రాణిస్తున్నారు. సాంకేతికంగా బలోపేతం చేయాలని అనుకుంటే ముందు విద్యా రంగంపై దృష్టిపెట్టాలి..

అంతేగానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని రామస్వామి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాన్ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాగా, ఇమ్మిగ్రేషన్‌పై ట్రంప్ అస్థిరమైన వైఖరి గందరగోళానికి గురిచేస్తోంది. మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్-1బీ వీసాలపై కఠిన ఆంక్షలు విధించారు. అయితే, ఇటీవల ఆయన ప్రకటనలు చూస్తే వలసదారుల విషయం ఆయన సానుకూల వైఖరి ప్రదర్శిస్తున్నట్టు అర్థమవుతోంది.

# డ్రెస్ కోడ్ లేదని ఊడిన యువతి జాబ్..

**ఆమెకు రూ.32 లక్షలు చెల్లించాలని కంపెనీకి ఆదేశాలు**

డ్రెస్ కోడ్ పాటించకపోవడం ఆ యువతి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. స్పోర్ట్ షూ వేసుకెళ్లినందుకు గాను ఆ యువతిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అందరిలా ఆ యువతి ఆ ఉద్యోగం వదిలేసి.. మరో జాబ్ చూసుకోలేదు. తనను ఉద్యోగం నుంచి అన్యాయంగా తొలగించారని.. న్యాయపోరాటం చేసింది. చివరికి అందులో విజయం సాధించడంతో.. ఆ కంపెనీకి షాక్ తగిలింది. ఆ యువతికి పరిహారం కింద రూ.32 లక్షలు చెల్లించాలని ఉద్యోగ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేటు ఉద్యోగాలు అంటే ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. మనకు నచ్చకపోయినా, కంపెనీకి నచ్చకపోయినా.. ఉద్యోగం పోయేది మనదే. ఇది అందరు ప్రైవేటు ఉద్యోగులకు తెలిసిందే. అయితే కొన్ని కంపెనీల్లో ఉండే రూల్స్ అండ్ కండీషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాదని ఎవరైనా గీత దాటితే మాత్రం వేటు తప్పదు. ఇక ఒక యువతికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఆ యువతి నిబంధనలు పాటించడం లేదంటూ సదరు కంపెనీ ఆమె ఉద్యోగాన్ని ఊడగొట్టింది. దీంతో షాక్ అయిన ఆ యువతి.. ఉద్యోగ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. ఆమెకు అక్కడ న్యాయం దొరికింది. ఆమెను ఉద్యోగం నుంచి అకారణంగా తీసేశారని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్ ఆ యువతికి పరిహారం అందించాలని కంపెనీని ఆదేశించింది.


లండన్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫీస్‌లో డ్రెస్ కోడ్ పాటించలేదని ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటనలో ఓ కంపెనీకే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగం నుంచి ఆమెను అవసరంగా తొలగించాలని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్.. ఆమెకు పరిహారంగా 30 వేల పౌండ్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.32.20 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఎలిజబెత్ బెనాస్సీ అనే 18 ఏళ్ల యువతి 2022లో లండన్‌లోని మ్యాక్సిమస్ యూకే సర్వీసెస్‌లో ఒక ఉద్యోగానికి ఎంపికైంది.

అయితే ఆమె ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే ఆమె డ్రెస్ కోడ్ పాటించకుండా.. ఆఫీస్‌కు స్పోర్ట్స్ షూ వేసుకు వచ్చిందని గుర్తించిన యాజమాన్యం.. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆమె ఉద్యోగ ట్రిబ్యునల్‌కు వెళ్లి తన గోడును వెళ్లబోసుకుంది. అయితే ఆ కంపెనీకి డ్రెస్ కోడ్ ఉందని తనకు సమాచారం తెలియదని సదరు యువతి పేర్కొంది. అంతేకాకుండా తెలియకుండా తాను స్పోర్ట్స్ షూ వేసుకుని ఆఫీస్‌కు వెళ్లినందుకు అందులోని ఓ మేనేజర్ తనను తీవ్రంగా అవమానించారని తెలిపింది.

అయితే ఎలిజబెత్ బెనాస్సీ చేసిన ఆరోపణలను సదరు కంపెనీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము నిబంధనలను అతిక్రమించి ఎలాంటి తప్పు చేయలేదని ఆ కంపెనీ పేర్కొంది. ఇరువైపులా వాదనలు విన్న ఉద్యోగ ట్రిబ్యునల్ ఎలిజబెత్ బెనాస్సీకే మద్దతుగా తీర్పును వెలువరించింది.

ఈ క్రమంలోనే అకారణంగా ఉద్యోగం తొలగించినందుకు.. ఆమెకు రూ.32 లక్షలు పరిహారం ఇవ్వాలని తెలిపింది. అయితే ఆ యువతి ఉద్యోగానికి కొత్త అని.. డ్రెస్ కోడ్ గురించి ఆమెకు పూర్తిగా తెలియకపోవచ్చని పేర్కొంది. అది పొరపాటుగా భావించి.. ఆమెకు మరో అవకాశం ఇవ్వకుండా అన్యాయంగా ఉద్యోగం నుంచి తీసేయడం తప్పు అని ఉద్యోగ ట్రిబ్యునల్ వెల్లడించింది.

# 30 సెకన్లలోనే షాపింగ్ మాల్‌ను ఖాళీ చేసిన కస్టమర్లు..



**ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.**

షాపింగ్ మాల్స్‌లో ఏమైనా ఆఫర్లు ఉన్నాయని తెలిస్తే చాలు అంతా ఎగబడుతుంటారు. ఉదయం నుంచే అక్కడ పడిగాపులు కాస్తూ అందరికంటే ముందు అన్నీ కొనేయాలనుకుంటారు. అలాగే అనుకున్నారు అక్కడి యువత. స్థానికంగా ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో భారీ ఆఫర్ ప్రకటించగా.. ఒక్కసారిగా వందలాది మంది షాపులోకి చొరబడ్డారు. కేవలం 30 సెకన్లలోనే షాపు మొత్తాన్ని ఖాళీ చేశారు. అయితే ఆ సమయంలో తొక్కిసలాట కూడా జరిగింది కానీ అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ జరగలేదు.

పండుగలు, పబ్బాలు వస్తున్నాయంటే చాలు అనేక షాపింగ్ మాల్స్ అదిరిపోయే ఆఫర్లు పెడుతూ కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్తూ.. రచ్చ రచ్చ చేస్తుంటారు. ఎంత మంది ఉన్నా సరే తోసుకుంటూ వెళ్లి మరీ నచ్చినవి కొనుక్కుంటారు. అంత మందిలో తమకు ఏమైనా అవుతుందన్న భయం కంటే కూడా.. ఆఫర్ ఎక్కడ మిస్ అయిపోతామేనని ఎక్కువగా జంకుతుంటారు. సేమ్ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది ఆస్ట్రేలియాలో. కాకపోతే గంటల తరబడి వేచి చూడకుండా అర నిమిషంలోనే ఆ షాపును మొత్తం ఖాళీ చేసేశారు.

ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.

ఆఫర్ అనగానే తక్కువ ధరకే వస్తువులన్నీ ఇస్తున్నారేమో అనుకుంటున్నారమో అంతకు మించిన ఆఫర్ ఇది. ఎవరికి నచ్చిన వస్తువులు వాళ్లు తీసుకుని డబ్బులు కట్టకుండానే ఇంటికి వెళ్లిపోవచ్చు. డేనియల్ బ్రాడ్ షా ప్రకటించిన ఈ ఆఫర్ తెలుసుకున్న ప్రజలు ఉదయమే ఆ షాపింగ్ మాల్ వద్దకు వచ్చారు. వారందరినీ వీధి చివరన నిలబెట్టిన డేనియల్ బ్రాడ్ షా.. షాపింగ్ మాల్ ఓపెన్ చేయగానే వెళ్లమన్నారు. దీంతో వాళ్లంతా ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట కూడా జరిగింది. అనేక మంది కింద పడిపోయారు. అయినా అదేం పట్టించుకోకుండా వెంటనే లేచి షాపులోకి పరుగులు పెట్టారు.

కేవలం అర నిమిషంలోనే అక్కడి ప్రజలంతా ఆ బట్టల దుకాణాన్ని ఖాళీ చేశారు. అనేక రకాల బట్టలతో పాటు మరెన్నో వందల వస్తువులను దోచేశారు. కేవలం 30 సెకన్లలోనే షాపు ఖాళీ అవ్వడం చూసి యజమాని డేనియల్ బ్రాడ్ షా కూడా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగా.. అంతమంది ప్రజలు షాపు ముందు ఉండడం చూసిన పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఏమైందని ప్రశ్నించగా.. డేనియల్ ప్రకటించిన ఆఫర్ గురించి తెలుసుకున్నారు. తొక్కిసలాట జరిగిందని గుర్తించి.. డేనియల్‌ను విచారించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పగా పోలీసులు వెనుదిరిగారు.

ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజెన్లు షాక్ అవుతున్నారు. రేయ్ ఎవర్రా మీరంతా అని కొందరు, ఆస్ట్రేలియాలో కరువ్ బ్యాచ్ అంటూ మరికొందరు తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. ఓ నెటిజెన్ అయితే.. ఆఫర్ అంటే చాలు ఇండియా అయినా ఇంకేదేశమైనా ఇలాగే మారిపోతుందంటూ రాసుకొచ్చారు.

# పోస్టాఫీస్ పథకాలపై కేంద్రం కీలక ప్రకటన..



చిన్న మొత్తాల పొదుపు పథకాలకు ప్రజల్లో ఫుల్ డిమాండ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉండటం సహా చిన్న మొత్తాల్లో డిపాజిట్లు చేయొచ్చు. గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. రిస్క్ ఉండదు. షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ అనే తేడా లేకుండా ఎన్నో స్కీమ్స్ ఉన్నాయి. ఇటీవల కేంద్రం.. ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. దేంట్లో ఇప్పుడు వడ్డీ రేట్ల సంగతేంటి? తెలుసుకుందాం.

ఎలాంటి రిస్క్ లేకుండా పెట్టుబడులపై మంచి రాబడి రావాలంటే.. బెస్ట్ ఆప్షన్ కేంద్ర ప్రభుత్వ పథకాలు అని చెప్పొచ్చు. అవే చిన్న మొత్తాల పొదుపు పథకాలు లేదా పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్. దీనికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉంటుంది. రిస్కే లేకుండా కేంద్రం మద్దతుతో గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం.. నిర్ణీత కాలానికి.. స్థిరమైన రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. ఇందులో అతిపెద్ద బెనిఫిట్.. చాలా చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టి కూడా ఈ పథకాల్లో చేరొచ్చు. కొన్ని పథకాల్లో మంచి పన్ను ప్రయోజనాలు ఉంటాయి. ఇక్కడ స్వల్ప కాలం, దీర్ఘకాలం ఇలా వేర్వేరు వ్యవధులకు వేర్వేరు స్కీమ్స్ ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం, ఉద్యోగుల కోసం, ఆడపిల్లల కోసం, మహిళల కోసం.. ఎవరి కోసం వారికి ప్రత్యేకంగా పథకాలు ఉన్నాయని చెప్పొచ్చు.

ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను కేంద్రం ప్రతి 3 నెలలకు ఓసారి సవరిస్తుంటుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా వడ్డీ రేట్లను పెంచడం లేదా తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుంటుంది. గత కొంత కాలంగా వడ్డీ రేట్లను తగ్గించట్లేదు కానీ అలా అని పెంచట్లేదు కూడా. ఇప్పుడు అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికం ముగిసిన తర్వాత.. జనవరి-మార్చికి సంబంధించి వడ్డీ రేట్లను కేంద్రం ప్రకటించింది. అయితే వడ్డీ రేట్లు పెరుగుతాయనుకుంటే మరోసారి ఇన్వెస్టర్లకు నిరాశే ఎదురైంది. అన్ని పథకాల్లో వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది.

స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌కు అత్యంత ఆదరణ ఉంది. అయితే ఇక్కడ గత కొన్నాళ్లుగా వడ్డీ రేట్లు తగ్గుతూ వచ్చాయి. 2000 సంవత్సరంలో 12 శాతం వడ్డీ రేటు ఉండగా.. 2020 నాటికి అది 7.10 శాతానికి పడిపోయింది. అప్పటినుంచి స్థిరంగానే ఉంది. ఈసారైనా పెంచుతారనుకుంటే మరోసారి నిరాశే ఎదురైంది.

సుకన్య సమృద్ధి యోజన పథకం వడ్డీ రేట్లు సరిగ్గా ఏడాది కిందట 8 శాతం నుంచి 8.20 శాతానికి పెరగ్గా అప్పటినుంచి వరుసగా నాలుగోసారీ స్థిరంగానే ఉంది. ఇది కేవలం ఆడపిల్లల కోసమే ప్రత్యేకంగా ఉద్దేశించిన పథకం. పదేళ్ల లోపు వయసున్న బాలికలు ఇందులో చేరొచ్చు. సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు 8.20 శాతంగా ఉన్నాయి. ఇది రిటైర్మెంట్ తర్వాత మంచి బెనిఫిట్ అందిస్తుంది. గరిష్ట పెట్టుబడులతో నెలకు దాదాపు రూ. 20 వేలకుపైగా అందుకోవచ్చు.

ఇతర పథకాల విషయానికి వస్తే.. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో వడ్డీ రేటు 7.7 శాతంగా ఉంది. కిసాన్ వికాస్ పత్రలో 7.50 శాతంగానే వడ్డీ రేటు ఉంది. ఇక్కడ 115 నెలల్లో అకౌంట్ మెచ్యూర్ అవుతుంది. పోస్టాఫీస్ ఐదేళ్ల టైమ్ డిపాజిట్‌లో కూడా వడ్డీ రేటు 7.50 శాతంగానే ఉంది. మంత్లీ ఇన్‌కం అకౌంట్ పథకంలో వడ్డీ రేటు 7.40 శాతంగా ఉంది. పీపీఎఫ్ సహా మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేటు 7.10 శాతంగా ఉంది. రెండేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేటు 7 శాతంగా ఉంది. ఏడాది టైమ్ డిపాజిట్‌లో 6.9 శాతం, ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉండగా.. పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్‌లో మాత్రం వడ్డీ రేటు 4 శాతంగానే ఉంది.

# పర్సనల్ లోన్ కోసం చూస్తున్నారా?

బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకునే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిందని చెప్పొచ్చు. బ్యాంకులు ఒకప్పటి కంటే ఇటీవల దూకుడు పెంచాయి. సులభంగానే లోన్లు మంజూరు చేస్తున్నాయి. ప్రాసెస్ కూడా ఈజీగానే చేస్తున్నాయి. లోన్ తీసుకోవాలంటే సిబిల్ స్కోరు కీలకంగా ఉంటుంది. మరి తక్కువ వేతనం ఉన్నా లోన్లు పొందొచ్చా.. ఇందుకోసం ఏమేం పరిశీలించాలో తెలుసుకుందాం.




మీరు పర్సనల్ లోన్ తీసుకోవాలని చూస్తున్నారా? అయితే మీకు జీతం తక్కువగా ఉందని ఆలోచిస్తున్నారా. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు ఇప్పటికీ పర్సనల్ లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికీ తక్కువ జీతం ఉన్నప్పటికీ లోన్లు మంజూరు చేస్తున్నాయి. అయితే ఇక్కడ కొన్ని షరతులు వర్తిస్తాయి. అందుకే.. తక్కువ జీతం ఉన్న వారు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ తీసుకోవాలనుకుంటే.. మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. ముందుగా లోన్ ఎందుకోసమో ఆలోచించుకోవాలి. ఏదైనా కార్యక్రమం నిర్వహించేందుకా? ఇంటి పునరుద్ధరణ కోసమా? వెకేషన్ వెళ్లేందుకా? ప్రియమైన వారికి ఏదైనా గిఫ్ట్ కొనుగోలు చేసేందుకా? అని ముందుగా తెలుసుకోవాలి.

ఇంకా లోన్ కోసం అప్లై చేసుకునే ముందు మీ అర్హతల గురించి తెలుసుకోవాలి. కొన్ని బ్యాంకులు కనీస జీతం చూస్తుంటాయి. చాలా సార్లు ఇదే మీరు లోన్ పొందకుండా ఆపే అవకాశాలు ఉంటాయి. అందుకే తక్కువ జీతం ఉండి.. వ్యక్తిగత రుణాల కోసం ప్రయత్నిస్తుంటే.. ఏమేం విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాలో చూద్దాం.

లోన్ అమౌంట్- చిన్న మొత్తం లోన్ తీసుకోవడం ద్వారా.. చిన్న మొత్తాల్లో ఇన్‌స్టాల్‌మెంట్ల ద్వారా తిరిగి చెల్లించేందుకు సాధ్యపడుతుంది. మీ జీతం తక్కువగా ఉంటే.. అప్పుడు తక్కువ మొత్తంలో లోన్ పొందేందుకు మీరు అర్హులుగా ఉంటారని చెప్పొచ్చు. ఒకవేళ లోన్ రీపేమెంట్ కోసం ఎక్కువ కాలవ్యవధి తీసుకున్నట్లయితే అప్పుడు నెలవారీగా ఈఎంఐ నగదును తగ్గించుకోవచ్చు.

కో అప్లికెంట్- మీ జీతం తక్కువ ఉన్న సమయంలో, లోన్ కోసం చూస్తుంటే ఇక్కడ గ్యారెంటర్ లేదా కో- అప్లికెంట్‌ను రికమెండ్ చేయొచ్చు. వీరికి ఇక్కడ మంచి సిబిల్ స్కోరు సహా స్థిరంగా ఎక్కువ ఆదాయం ఉంటే లోన్ పొందే ఛాన్స్‌లు పెరుగుతాయి.

ఎక్కువ సిబిల్ స్కోరు- మీ సిబిల్ స్కోరు 700 కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అప్పుడు తక్కువ వడ్డీ రేటుకే లోన్ పొందే ఛాన్స్ ఉంటుంది.

ప్రముఖ కంపెనీ- ఒకవేళ మీరు ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ.. తక్కువ జీతం పొందుతున్నా లోన్ పొందేందుకు ఇది పెద్ద అడ్డంకిగా ఉండకపోవచ్చు.

డెట్ టు ఇన్‌కం రేషియో- మీరు ఇప్పటికే వేర్వేరు రుణాలు తీసుకొని ఉంటే అప్పుడు పర్సనల్ లోన్ పొందడం కాస్త కష్టమే. ఇక్కడ డెట్- టు- ఇన్‌కం నిష్పత్తి కీలకంగా ఉంటుంది. అంటే ఉదాహరణకు మీ జీతం రూ. లక్షగా ఉంటే లోన్ ఈఎంఐ రూ. 40 వేల కంటే తక్కువగా ఉండాలి. ఇదే రూ. 40 వేల జీతం ఉన్నట్లయితే.. ఈఎంఐ రూ. 16 వేల కంటే తక్కువ ఉండాలన్నమాట.

## కనీసం రూ. 500 పెట్టుబడి పెడితే చాలు..

మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయని నిపుణులు చెబుతుంటారు. రిస్క్ ఉన్నప్పటికీ మంచి ఫండ్స్ లాంగ్ రన్‌లో లాభాలు ఇచ్చేవి చాలానే ఉంటాయి. స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా దీనిని చూస్తుంటారు. ఇప్పుడు మార్కెట్లోకి మూడు కొత్త మ్యూచువల్ ఫండ్స్ వచ్చాయి. ఇప్పుడు వీటిని సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు.
మార్కెట్లోకి ఇప్పుడు మరో 3 మ్యూచువల్ ఫండ్స్ వచ్చాయి. వీటిని ఇప్పుడు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంచారు. 3 ఫండ్స్ థిమాటిక్ ఫండ్, ఈఎల్ఎస్ఎస్ కేటగిరీ ఫండ్, గిల్ట్ ఫండ్ ఉన్నాయి. ఇందులో బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ నుంచి 2 స్కీమ్స్ ఉన్నాయి. మరొకటి యూటీఐ మ్యూచువల్ ఫండ్. ఇందులో బజాజ్ ఫిన్‌సర్వ్ టాక్స్ సేవర్ ఫండ్ గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. ఇది ఈఎల్ఎస్ఎస్ ఫండ్. అంటే దీంట్లో పెట్టుబడులపై భారీగా పన్ను ఆదా చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు టాక్స్ తగ్గించుకోవచ్చని చెప్పొచ్చు. సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ప్రారంభం కాగా.. జనవరి 22 లాస్ట్ డేట్. ఇక దీంట్లో కనీసం రూ. 500 తో ఇన్వెస్ట్ చేయొచ్చు. ఒకేసారి లేదా సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. దేంట్లో అయినా కనీసం రూ. 500 సరిపోతుంది. గరిష్టంగా ఎంతైనా పెట్టొచ్చు. సిప్‌కు అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్స్ చెల్లించాలి. బజాజ్ ఫిన్‌సర్వ్ గిల్ట్ ఫండ్ కూడా సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించగా.. జనవరి 13 వరకు కొనసాగనుంది. ఇది రుణ తరగతికి చెందిన ఓపెన్ ఎండెడ్ పథకం. దీంట్లో కనీస పెట్టుబడి రూ. 5000 గా ఉంది. ప్రధానంగా ప్రభుత్వ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. అందుకే ఇక్కడ పెట్టుబడులపై పెద్దగా రిస్క్ లేదు. దీర్ఘకాలంలో స్థిరమైన ప్రతిఫలం ఆశించే మదుపరులకు ఈ స్కీమ్ అనువుగా ఉంటుంది.

# డిపాజిట్లపై దేంట్లో ఎక్కువ లాభం..




సేవింగ్స్ అకౌంట్ల కంటే బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మంచి రిటర్న్స్ వస్తాయని చెప్పొచ్చు. దీర్ఘకాలంలో కూడా మంచి వడ్డీ రేట్లు ఉంటాయి. అయితే ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోస్టాఫీస్.. రెండింట్లో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి.. దేంట్లో ఎక్కువ ఉన్నాయి. రిస్క్ లేకుండా రిటర్న్స్ సాధించాలంటే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు బెస్ట్ ఆప్షన్‌గా ఉంటాయి. ఇక్కడ రిస్క్ ఉండదు. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం.. మెచ్యూరిటీకి చేతికి డబ్బులు అందుతాయి. ఇక్కడ వడ్డీ రేట్లే వేర్వేరుగా ఉంటాయి. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. టెన్యూర్‌ను బట్టి కూడా ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇక్కడ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఒకేసారి డబ్బులు డిపాజిట్ చేస్తే.. మెచ్యూరిటీ సమయంలో పెద్ద మొత్తంలో చేతికి రిటర్న్స్ అందుతాయన్న సంగతి తెలిసిందే. బ్యాంకుల్లో పొదుపు ఖాతాల కంటే .. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనే వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా ఉంటాయని చెప్పొచ్చు. అందుకే సంప్రదాయ పెట్టుబడిదారులు ఎక్కువగా వీటిల్లో డిపాజిట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పుడు మనం ఎస్బీఐ, అదే విధంగా పోస్టాఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో వడ్డీ రేట్లు దేంట్లో ఎలా ఉన్నాయి.. ఇంకా వడ్డీ రేట్లు దేంట్లో ఎలా.. రిటర్న్స్ ఎంత వస్తాయి వంటి వివరాల్ని తెలుసుకుందాం. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. ఎస్బీఐ ఏడాది నుంచి ఐదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కనీసం 6.50 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. ఈ బ్యాంకులో ఏడాది టెన్యూర్ డిపాజిట్‌పై వడ్డీ రేట్లు 6.8 శాతంగా ఉండగా.. రెండేళ్ల డిపాజిట్‌పై 7 శాతం, మూడేళ్లు, నాలుగేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.75 శాతం వడ్డీ అందుతోంది. అదే ఐదేళ్లకు అయితే ఇందులో 6.50 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయి. కాబట్టి ఇక్కడ రూ. 5 లక్షలు డిపాజిట్ చేసిన వారికి ఆయా వడ్డీ రేట్ల ప్రకారం ఎంతొచ్చిందనేది చూద్దాం. ఏడాది డిపాజిట్‌పై 6.8 శాతం చొప్పున చూస్తే .. 5 లక్షలపై వడ్డీ రూ. 34,877 వస్తుంది. రెండేళ్లలో 7 శాతం లెక్కన అయితే రూ. 74,441 వడ్డీ అందుతుంది. 3,4 ఏళ్లలో చూస్తే వరుసగా 6.75 శాతం చొప్పున రూ. 1,11,196, రూ. 1,53,508 వడ్డీ చొప్పున వస్తుంది. ఐదేళ్లలో 6.50 శాతం లెక్కన రూ. 1,90,210 వడ్డీ అందుతుంది. పోస్టాఫీసుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లను టైమ్ డిపాజిట్లుగా పేర్కొంటారు. ఇక్కడ ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్ల టెన్యూర్‌తో మాత్రమే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు వరుసగా 6.9 శాతం, 7 శాతం, 7.10 శాతం, 7.50 శాతంగా ఉన్నాయి. ఇక్కడ 5 లక్షలు జమ చేస్తే.. వరుసగా ఏడాదిలో రూ. 35,403బీ రెండేళ్లలో 74,441బీ మూడేళ్లలో రూ. 1,17,538బీ ఐదేళ్లలో రూ. 2,24,974 వస్తుంది. ఎస్బీఐ, పోస్టాఫీసుల్లో పోల్చి చూస్తే.. కేవలం రెండేళ్ల డిపాజిట్‌పైనే ఒకటే వడ్డీ రేటు ఒకటే రిటర్న్స్ వస్తాయి. మిగతా అన్నింటిలోనూ పోస్టాఫీస్ డిపాజిట్లలోనే వడ్డీ అధికంగా వస్తుందని చెప్పొచ్చు.

# బైడెన్ సర్కార్ నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరు..



ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై.. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్న డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జో బైడెన్ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరని మండిపడ్డారు. మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి సందర్భంగా అమెరికాలో నెల రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని జో బైడెన్ ఇచ్చిన ఆదేశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. తన ప్రమాణ స్వీకారం సమయంలో అమెరికా జెండా అవనతం చేసి ఉండటం ఏంటని ప్రశ్నించారు.

గత నవంబర్‌లో నిర్వహించిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఈ నెల 20వ తేదీన అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే ఇటీవలె అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ మృతి చెందిన విషయం తెలిసిందే. జిమ్మి కార్టర్ మృతికి సంతాపంగా ఇప్పటికే ప్రస్తుతం అధికారంలో ఉన్న జో బైడెన్ నేతృత్వంలోని డెమోక్రాటిక్ ప్రభుత్వం.. 30 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. ఈ 30 రోజుల పాటు అమెరికా జాతీయ జెండాను అవనతం చేయనున్నారు. అంటే సగం వరకు మాత్రమే జెండాను ఎగురవేస్తారు. అయితే ఈ 30 రోజులలోనే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తాను బాధ్యతలు తీసుకునే సమయంలో జాతీయ జెండా సగం వరకే ఎగురవేసి ఉండటం అమెరికావాసులకు నచ్చడం లేదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. తాను అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉండడాన్ని బైడెన్ కార్యవర్గం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నారని మండిపడ్డారు. ఎందుకంటే నిజానికి వారికి దేశం అంటే ప్రేమ లేదని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి కారణంగా.. అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం సమయంలో జాతీయ జెండా అవనతమై ఉండటం ఇదే తొలిసారి కావచ్చని తెలిపారు. దీన్ని ఎవరూ ఆమోదించరని.. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ పౌరుడు కూడా సంతోషంగా లేరని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక వైట్‌హౌస్ మాత్రం.. జిమ్మీ కార్టర్ మృతి సందర్భంగా ప్రకటించిన సంతాప దినాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జిన్ పియర్ స్పష్టం చేశారు. మరోవైపు.. జనవరి 20వ తేదీన అమెరికా 44వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక ఇటీవల జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 వెల్లడించారు. 1977-1981 మధ్య కాలంలో అమెరికాకు 39వ అధ్యక్షుడిగా జిమ్మీ కార్టర్ పని చేశారు.

# లగ్జరీ వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు..

థాయిలాండ్ ప్రధాని ఆస్తుల చిట్టా వింటే మతి పోవాల్సిందే. కొన్ని నెలల క్రితం థాయిలాండ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పెటోంగ్టార్న్ షినవత్ర.. తాజాగా తన ఆస్తులు ప్రకటించారు. తనకు 400 మిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా తన వద్ద లగ్జరీ వస్తువులు ఉన్నాయని పేర్కొన్నారు. 75 లగ్జరీ వాచ్‌లు, 200 డిజైనర్ బ్యాగులు ఉన్నాయని వెల్లడించారు. ఆమె తండ్రి థాయిలాండ్ ప్రధానమంత్రిగా పనిచేయగా.. తాజాగా ఆమె బాధ్యతలు చేపట్టారు. థాయిలాండ్ ప్రధానమంత్రి పెటోంగ్టార్న్ షినవత్ర.. తన ఆస్తుల వివరాలను జాతీయ అవినీతి వ్యతిరేక కమిషన్-ఎన్ఏసీసీకు సమర్పించారు. కొన్ని నెలల క్రితం థాయిలాండ్ పీఎంగా పదవిని చేపట్టిన పెటోంగ్టార్న్ షినవత్రకు 400 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో ఏకంగా రూ.3500 కోట్ల ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే థాయిలాండ్ మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర చిన్న కుమార్తె అయిన ఈ పెటోంగ్టార్న్ షినవత్ర ప్రస్తుతం థాయిలాండ్ ప్రధానిగా కొనసాగుతున్నారు. 38 ఏళ్ల పెటోంగ్టార్న్ షినవత్ర వద్ద లగ్జరీ వస్తువులు ఉన్నట్లు తెలిపారు. తన సంపద అక్షరాల రూ.3,430 కోట్లకు



పైమాటేనని థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర వెల్లడించారు. అందులో 75 లగ్జరీ వాచ్‌లు, 200 డిజైనర్ బ్యాగులు కూడా ఉన్నాయని తెలిపారు. 400 మిలియన్ డాలర్ల విలువ థాయ్ కరెన్సీలో 13.8 బిలియన్ల బాత్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 5 బిలియన్ బాత్‌ను ఆమె అప్పుల కింద చూపించినట్లు ఎన్ఏసీసీ వెల్లడించింది. డిపాజిట్లు, నగదు రూపంలో ఆమె వద్ద ఒక బిలియన్ బాత్ ఉన్నట్లు తెలిపింది. అలాగే పెటోంగ్టార్న్ షినవత్రకు.. లండన్, జపాన్‌లో ఆస్తులు ఉన్నాయి. మాజీ ప్రధాని తక్సిన్ షినవత్ర మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ క్లబ్ ఒకప్పటి ఓనర్ కావడం గమనార్హం. ఇక తక్సిన్ షినవత్ర ఆస్తుల విలువ 2.1 బిలియన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆయన థాయ్‌లాండ్‌లోని టాప్-10 మంది ధనవంతుల్లో ఒకరు కావడం గమనార్హం. టెలికమ్యూనికేషన్ సంస్థ షిన్ కార్పొరేషన్ ద్వారా ఆయన భారీ ఆస్తులు కూడబెట్టారు. ఇదిలా ఉంటే థాయ్‌లాండ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా పేటోంగ్టార్న్ షినవత్ర నిలిచారు. ఆమె తండ్రి తక్సిన్ షినవత్ర 2001లో థాయిలాండ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2006లో సైనిక తిరుగుబాటుతో ఆయన పదవి నుంచి దిగిపోయారు. 2011 నుంచి 2014 మధ్యకాలంలో పేటోంగ్టార్న్ షినవత్ర మేనత్త (తక్సిన్ షినవత్ర సోదరి) యింగ్లక్ షినవత్ర థాయిలాండ్ ప్రధానిగా ఉన్నారు.

# హష్ మనీ కేసులో ట్రంప్‌కు శిక్ష విధిస్తా..

హష్ మనీ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌కు ఈనెల 10వ తేదీన శిక్ష విధించనున్నట్లు న్యూయార్క్ కోర్టు జడ్జి స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు తాను శిక్ష విధిస్తానని.. అయితే దాన్ని అనుభవించాల్సిన అవసరం లేదని.. ఫైన్ కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఈ హష్ మనీ కేసులో ట్రంప్‌కు అన్‌కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేయనున్నట్లు న్యూయార్క్ కోర్టు న్యాయమూర్తి తాజాగా వెల్లడించారు.

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు పోర్న్ స్టార్‌కు చెందిన హష్ మనీ కేసు మాత్రం వీడటం లేదు. ఈ హష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్ అభియోగాలు ఎదుర్కొంటుండగా.. ఈ కేసులో వాదనలు ముగించిన కోర్టు.. జనవరి 10వ తేదీన తుది తీర్పును వెలువరించనుంది. తాజాగా ఈ కేసు గురించి సదరు జడ్జి స్పందించారు. హష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్‌కు శిక్ష విధిస్తానని తేల్చి చెప్పారు. అయితే ఈ కేసులో ట్రంప్ శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని చెప్పడం గమనార్హం. హష్ మనీ కేసుపై తాజాగా విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈనెల 10వ తేదీన ఈ కేసులో శిక్ష విధిస్తానని న్యూయార్క్ జస్టిస్ హవాన్ మర్చన్ తాజాగా ఆదేశాలు జరీ చేశారు.

**ట్రంప్‌కు ఈ హష్ మనీ కేసులో శిక్ష విధించాలని న్యూయార్క్ కోర్టు జడ్జి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ తీవ్రంగా ఖండించారు. చట్ట విరుద్ధమైన కేసును వెంటనే కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌కు సంబంధించి హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ దోషిగా తేలారు. ఈ కేసులో 2024 నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష విధించాల్సి ఉండగా.. అదే సమయంలో అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన కోర్టు శిక్షను కొన్ని రోజులు వాయిదా వేసింది. ఆ తర్వాత ఈ కేసులో ట్రంప్‌కు రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చి చెప్పింది.**

అయితే ఈనెల 20వ తేదీన అమెరికాకు కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే.. ట్రంప్ ఈ కేసులో దోషిగా తేలినా జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని జస్టిస్ హవాన్ మర్చన్ తేల్చి చెప్పారు. అంతేకాకుండా ఈ కేసులో జరిమానా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా అన్‌కండిషనల్ డిశ్చార్జ్‌ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇక శిక్ష విధించే జనవరి 10వ తేదీన







వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా డొనాల్డ్ ట్రంప్ కోర్టులో హాజరయ్యేందుకు అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. దీంతో శిక్ష పడిన తర్వాత వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టే తొలి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నిలవనున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇక డొనాల్డ్ ట్రంప్‌కు ఈ హష్ మనీ కేసులో శిక్ష విధించాలని న్యూయార్క్ కోర్టు జడ్జి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ తీవ్రంగా ఖండించారు. చట్ట విరుద్ధమైన కేసును వెంటనే కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌కు సంబంధించి హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ దోషిగా తేలారు. ఈ కేసులో 2024 నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష విధించాల్సి ఉండగా.. అదే సమయంలో అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన కోర్టు శిక్షను కొన్ని రోజులు వాయిదా వేసింది. ఆ తర్వాత ఈ కేసులో ట్రంప్‌కు రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చి చెప్పింది.

పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌తో డొనాల్డ్ ట్రంప్ ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె ఈ విషయాన్ని బయటికి చెప్పకుండా ట్రంప్ తన లాయర్ ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారనేది ప్రధాన ఆరోపణ. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ప్రచార కార్యక్రమాల కోసం వచ్చిన విరాళాల నుంచి ఈ డబ్బును ఖర్చు చేశారని.. అంతేకాకుండా వాటి కోసం రికార్డులను మార్చేశారని ట్రంప్‌పై అభియోగాలు ఉన్నాయి. మొత్తం 34 అంశాల్లో ట్రంప్‌పై నేరారోపణలు నమోదు కాగా.. 6 వారాల విచారణ తర్వాత ట్రంప్‌పై మోపిన అభియోగాలన్నీ నిజమేనని 12 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం ఏకాభిప్రాయంతో సంచలన తీర్పు ఇచ్చింది. ట్రంప్‌తో గడిపింది నిజమేనని స్టార్మీ డానియల్స్ కోర్టుకు వెల్లడించింది. ఆమెతో పాటు మొత్తం 22 మంది సాక్షులను కోర్టు విచారణ జరిపింది.

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..

సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.


ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..








పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?




చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయిల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే..
## ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..







వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది.

పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.

ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.


చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే..
## ఈ ప్రయోజనాలు మీ సొంతం..!




మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.



# ఫ్యాన్స్‌కి అంకితం..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' చిత్రం దుబాయ్ వేదికగా జరిగిన సైమా అవార్డ్స్‌లో సత్తా చాటింది. ఈ సినిమా ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా బన్నీ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, క్రెడిట్ మొత్తం సుకుమార్ టీమ్‌కు చెందుతుందని తెలిపారు. అభిమానుల ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతూ అవార్డులను వారికి అంకితం చేశారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'పుష్ప'. గతేడాది డిసెంబర్ లో రిలీజైన 'పుష్ప 2: ది రూల్' చిత్రం ఇప్పటికే ఎన్నో అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంది. తాజాగా పుష్ప ఖాతాలోకి మరికొన్ని పురస్కారాలు వచ్చి చేరాయి. దుబాయ్ వేదికగా జరిగిన 'సైమా అవార్డ్స్' లో ఈ చిత్రం సత్తా చాటింది. అత్యధికంగా 11 నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా 5 విభాగాల్లో అవార్డులు అందుకుంది. అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ గా అవార్డ్ స్వీకరించారు. దీనిపై బన్నీ తాజాగా సోషల్ మీడియాలో స్పందించారు.

'పుష్ప 2: ది రూల్' సినిమాకి గాను 'సైమా' ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నందు అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్ అండ్ టీంకి చెందుతుందని పేర్కొన్నారు. వరుసగా మూడు సైమా అవార్డులు గెలుచుకున్నందుకు చాలా హ్యాపీగా ఉందని చెప్పిన బన్నీ.. ఈ పురస్కారాలను తన అభిమానులకు అంకితం చేస్తున్నానని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా దుబాయ్ లో సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ అందుకుంటున్న ఫోటోలను షేర్ చేశారు.

"నిరంతరమైన ప్రేమ, గుర్తింపు ఇస్తున్నందుకు సైమాకి ధన్యవాదాలు. వరుసగా 3 సైమా అవార్డులను గెలుచుకోవడం నిజంగా చాలా గౌరవంగా భావిస్తున్నా. నామినేషన్స్ పొందినవారందరికీ, విజేతలకు నా అభినందనలు. దీన్ని సాధ్యం చేసినందుకు నా దర్శకుడు సుకుమార్, నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, మొత్తం పుష్ప సిబ్బందికి ఈ క్రెడిట్ చెందుతుంది. అంచలమైన ప్రేమాభిమానులు చూపిస్తున్న నా ఫ్యాన్స్ కి నేను ఈ అవార్డులను డెడికేట్ చేస్తున్నాను. ఐ లవ్ యూ మై ఆర్మీ" అని అల్లు అర్జున్ పోస్ట్ పెట్టారు.

# డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తరువాత వీరిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ చిత్రంపై అభిమానులు చాలా హోప్స్ పెట్టుకొని ఉన్నారు. ఇప్పటికే బయటకు వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వదిలిన స్పెషల్ పోస్టర్ అందర్నీ సర్ప్రైజ్ చేసింది. ఎందుకంటే చాలా కాలం తర్వాత పవర్ స్టార్ డ్యాన్స్ మూడ్ లో కనిపించారు. 'ఉస్తాద్'తో ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ గ్యారంటీ అని హింట్ ఇచ్చారు. తాజాగా పవన్ డ్యాన్సులపై దేవిశ్రీ ప్రసాద్ స్పందించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారనే సంగతి తెలిసిందే. తాజాగా దుబాయ్ లో జరుగుతున్న 'సైమా అవార్డ్స్' కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ.. ఉస్తాద్ భగత్ సింగ్ గురించి మాట్లాడారు. ఈసారి పర్ఫార్మన్స్ బద్దలైపోతుందని అన్నారు. ఈ మధ్యనే ఓ పాటను చిత్రీకరించారని చెప్పిన ఆయన.. పవన్ కళ్యాణ్ సూపర్బ్ గా డ్యాన్స్ చేశారని తెలిపారు. హరీష్ శంకర్ అన్ని వర్గాలను ఆకట్టుకునే ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారని, తప్పకుండా అందరినీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'స్పిరిట్'పై అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చిన వంగా..

అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలతో బ్లాక్‌బస్టర్లు అందుకున్న సందీప్ రెడ్డి వంగా .. డార్లింగ్ ప్రభాస్‌తో ' స్పిరిట్ ' మూవీ తీయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి సంబంధించి కొద్ది నెలల క్రితమే అనౌన్స్‌మెంట్ చేసినా ఇప్పటివరకు షూటింగ్ ప్రారంభం కాలేదు. అయితే ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మధ్యలో సందీప్ షూటింగ్ లొకేషన్లు ఎంపిక చేసుకోవడంతో పాటు ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తిచేసే పనిలో పడ్డాడు. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుందో క్లారిటీ లేక ప్రభాస్ ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అయితే వారందరి ఆకలి తీర్చేలా అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చాడు సందీప్. తాజాగా ఓ టీవీ షోలో పాల్గొన్న ఆయన 'స్పిరిట్' మూవీ సంగతుల్ని షేర్ చేసుకున్నారు. 'స్పిరిట్ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలోనే షూటింగ్ మొదలవుతుంది. ఇప్పటికే బీజీఎం పనులు 70శాతం వరకు పూర్తయ్యాయి. 'యానిమల్' టైమ్‌లో కూడా ఇలాగే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తి చేయడం వల్ల సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో క్లారిటీ ఉండేది. ఇది సమయంతో పాటు ప్రొడక్షన్ బడ్జెట్‌ని కూడా ఆదా చేస్తుంది' అని తెలిపారు.



ఇదే కార్యక్రమంలో ప్రభాస్ గురించి మాట్లాడిన సందీప్ డార్లింగ్‌ని ఆకాశానికెత్తేశాడు. 'ప్రభాస్‌లో స్టార్ హీరో అన్న అహం, గర్వం ఎక్కడా కనిపించదు. ఆయన చాలా నిజాయతీపరుడు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా కోపం ప్రదర్శించడు. నేను అనుకున్న దానికంటే ఎక్కువగానే 'స్పిరిట్' మూవీకి సహకరిస్తున్నాడు. ఈ మూవీలో ప్రభాస్‌ని రెండు విభిన్న పాత్రల్లో చూపించనున్నాం. ఒకటి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా.. రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలోనే ఈ ప్రాజెక్టుని పట్టాలెక్కిస్తాం' అని సందీప్ తెలిపాడు. ప్రభాస్ తన కెరీర్లో ఇప్పటివరకు పోలీస్‌గా కనిపించకపోవడంతో ఆయన లుక్ ఎలా ఉంటుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మాఫియా డాన్‌గా 'బిల్లా'లో కనిపించగా.. ఇందులో ఆ రోల్‌ని సందీప్ ఎలా డిజైన్ చేశాడా అన్నది ఉత్కంఠ రేపుతోంది. మొత్తంగా హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రభాస్‌కి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ది రాజా సాబ్' మూవీ డిసెంబర్ 5న రిలీజ్ అవుతుందని మేకర్స్ తొలుత ప్రకటించినా పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం వల్ల సంక్రాంతికి షిఫ్ట్ అయింది. ఈ మూవీని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయనున్నారు. 'ఫౌజీ' 2026 సమ్మర్‌లో రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది.

# అక్కినేని నిర్మాణంలో అల్లరోడి సినిమా..



ఫస్ట్ సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్న అల్లరి నరేష్.. తనదైన హాస్యంతో కామెడీ కింగ్ అనిపించుకున్నారు. అయితే కేవలం కామెడీకే పరిమితం కాకుండా, నవరసాలను పండిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రేక్షకులకు తనలోని మరో కోణాన్ని పరిచయం చేస్తూ వస్తున్నారు. కాకపోతే కొంతకాలంగా ఆశించిన విజయాలను సాధించలేకపోతున్నారు. స్ట్రాంగ్ కంబ్యాక్ కోసం కష్టపడుతున్న అల్లరోడు.. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించారు.

అల్లరి నరేష్ హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో ఓ సినిమాని అధికారికంగా ప్రకటించారు. హాస్య మూవీస్ సంస్థ నిర్మాణంలో భాగం పంచుకుంటోంది. ఇది నరేష్ కెరీర్ లో 65వ చిత్రం. Naresh65 అనే వర్కింగ్ టైటిల్ తో శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, లాంఛనంగా ప్రారంభించారు. పూజా సెర్మనీకి యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. నరేష్ మీద క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ బాబీ కొల్లి కెమెరా స్విచ్చాన్ చేయగా.. దర్శకుడు వీఐ ఆనంద్ ఫస్ట్ షాట్ కి గౌరవ దర్శకత్వం వహించారు. యువ దర్శకులు వశిష్ఠ, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్ అందించారు. హరీష్ శంకర్ తో సహా పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేశారు. (అక్కినేని వారసుడి 16 ఏళ్ల సినీ ప్రయాణం.. నాగ చైతన్య కెరీర్ ను మలుపుతిప్పిన సినిమాలు ఇవే!)

దిల్ రాజు, హరీష్ శంకర్ కలిసి నిర్మించిన %ATM% వెబ్ సిరీస్ ని డైరెక్ట్ చేసింది ఆయనే. అంతకముందు శర్వానంద్ తో 'రాధా' అనే సినిమా చేశారు. ఇప్పుడు అల్లరి నరేష్‌తో డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీని తెరకెక్కించడానికి రెడీ అయ్యారు. ఇది కామెడీతో కూడిన మిథికల్ ఎంటర్‌టైనర్ అని సమాచారం. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై సుప్రియ యార్లగడ్డ, రాజేష్ సంయుక్తంగా నిర్మించనున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూర్చనున్న ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహిస్తారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రధాన నటీనటుల వివరాలను రాబోయే రోజుల్లో వెల్లడిస్తారు.

# రిలీజుకు ముందే తెలిసిపోయింది

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సుకుమార్ బండ్రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా '1 - నేనొక్కడినే'. 2014 సంక్రాంతికి వచ్చిన ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్.. బాక్సాఫీస్ దగ్గర ఆశించిన విజయాన్ని సాధించలేదు. కమర్షియల్ సినిమా ఫార్మాట్‌కు పూర్తి భిన్నంగా, ఒక ప్రయోగాత్మక కథాంశంతో ఈ చిత్రం రూపొందించబడింది. కాకపోతే ఆనాటికి మహేష్ నుంచి అలాంటి సినిమా ఊహించని ప్రేక్షకులు కాస్త నిరాశ చెందారు. టీవీల్లోకి వచ్చిన తర్వాత ఈ మూవీకి విపరీతమైన ఆదరణ దక్కింది. దీంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిపోయింది. అయితే ఈ సినిమా వర్కౌట్ అవ్వదని తనకు ముందే తెలుసని నిర్మాత అనిల్ సుంకర తెలిపారు.

'1: నేనొక్కడినే' చిత్రాన్ని 14 రీల్స్ బ్యానర్ పై అనిల్ సుంకర, రామ్ ఆచంట, గోపీ ఆచంట కలిసి భారీ బడ్జెట్ తో నిర్మించారు. 70 కోట్ల పెట్టుబడి పెట్టారనే టాక్ ఉంది. అప్పటికి ఇది టాలీవుడ్ లో అత్యధిక బడ్జెట్ మూవీ. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన రావడంతో నిర్మాతలకు నష్టాలు వచ్చాయి. అనిల్ సుంకర ఇటీవల ఓ ఇంటర్వ్యూలో '1: నేనొక్కడినే' ఫ్లాప్ పై స్పందించారు. ఆ సినిమా వర్కౌట్ కాదనే విషయం తనకు విడుదలకు మూడు నెలల ముందుగానే అనిపించిందని అన్నారు.



"1: నేనొక్కడినే రిలీజుకు 3 నెలల ముందు నేను సినిమా చూశాను. ఇనిషియల్ స్టేజ్ లో ఈ మూవీ స్టోరీ వేరు. తర్వాత మెల్లగా కథలో మార్పులు ఛేంజెస్ జరుగుతూ వచ్చాయి. ఆ టైములో నేను 'యాక్షన్' 3డీ మూవీని డైరెక్ట్ చేస్తున్నాను. నేను ఆ సినిమాపై ఎక్కువ కాన్సన్ట్రేట్ చేశాను. ఇక్కడ రామ్ - గోపీ చూసుకునేవారు. హానెస్ట్ చెప్పాలంటే రిలీజుకు ముందు సినిమా చూసినప్పుడే నాకు డౌట్ కొట్టింది. ఎందుకంటే నేను మహేష్ ని డిఫరెంట్ గా చూస్తాను. ఆయనకు ఒక డిసీజ్ ఉండటం నేను చూడలేను. మహేష్ ని నేను అలా చూడలేను కాబట్టి నాకు నచ్చలేదేమో అనుకున్నాను. సుకుమార్ సినిమాలు అలానే ఉంటాయి కదా.. వర్కౌట్ అవుతుందేమోలే అని నన్ను నేను సమాధాన పరుచుకున్నాను"

# సైమా ఈవెంట్‌లో చీరకట్టుతో మైమరపించిన శ్రీవల్లి



సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 దుబాయి నగరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా తొలిరోజు కన్నడ, తెలుగు చిత్రాలకు అవార్డులు ప్రకటించారు. రెండోరోజు తమిళం, మలయాళం చిత్రాలకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. తెలుగు చిత్రాల విషయానికొస్తే పుష్ప 2, కల్కి 2898ఏడీ చిత్రాలు డామినేట్ చేసేశాయి. 'పుష్ప 2' సినిమాకు గాను ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక మందానా , ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ అవార్డులు అందుకున్నారు. 'కల్కి 2898ఏడీ' మూవీ ఉత్తమ చిత్రంగా, అందులో అశ్వత్థామగా నటించిన అమితాబ్ బచ్చన్‌కి ఉత్తమ సహాయ నటుడిగా, అన్నాబెన్‌కి ఉత్తమ సహాయనటి అవార్డులు దక్కాయి. ఇదే చిత్రంలో ప్రతి నాయకుడిగా నటించిన కమల్‌హాసన్‌కి ఉత్తమ విలన్‌గా అవార్డు దక్కింది. సైమా వేడుకల సందర్భంగా తారల తళుకులతో దుబాయి నగరం మోతెక్కిపోయింది. ఈ క్రమంలోనే నేషనల్ క్రష్ రష్మిక మందానా చీరలో తళుక్కుమంది. ఎక్కువగా మోడ్రన్ డ్రెస్సుల్లోనే కనిపించే రష్మిక ఈసారి సంప్రదాయ సొగసులతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, బంగారు రంగుల మేళవింపుతో రూపొందించిన అద్భుతమైన చీరలో రష్మిక పాలరాతి బొమ్మలా తన అందచందాలతో ఆకట్టుకుంది. రెడ్ కార్పెట్‌పై రష్మిక అడుగుపెట్టిన క్షణం నుంచి ఆమెను చూసేందుకు అభిమానులు, తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు తెగ హడావుడి చేశారు. తన సౌందర్యానికి తగినట్లుగా జుట్టును కూడా సింపుల్ స్టైల్‌లో అలంకరించుకుని అసలైన దక్షిణాది సంప్రదాయం, ఆధునికత కలబోసిన లుక్‌లో రష్మిక అందరినీ మెస్మరైజ్ చేసింది. సాదాసీదా చీరలో కూడా ఎంత అందంగా కనిపించవచ్చో నేషనల్ క్రష్ నిరూపించింది. సైమా వేడుకలో ఎంతోమంది హీరోయిన్లు, స్టార్లు తమ ప్రత్యేకమైన స్టైల్స్‌లో కనిపించినా రష్మిక మాత్రం సంప్రదాయ చీరలో మెరిసి అందరి దృష్టినీ దోచేసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో రష్మిక చీర లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు 'దేవతలా కనిపిస్తోంది, చీరలో కూడా రష్మిక ఇంత బాగుంటుందా.. అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తం మీద సైమా 2025 ఈవెంట్లో రష్మిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'పుష్ప 2'లో శ్రీవల్లిగా మెప్పించిన రష్మిక ఆ చిత్రానికి గాను ఉత్తమ నటిగా సైమా అవార్డు అందుకుంది. ఇటీవలే 'కుబేర'తో ప్రేక్షకుల ముందుకొచ్చి హిట్టు అందుకున్న రష్మిక ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఆమె చేతిలో మైసా, థామా, ది గర్ల్‌ఫ్రెండ్, వీడీ14తో పాటు అల్లు అర్జున్, అట్లీ మూవీలోనూ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రాఘవ లారెన్స్ తీయబోయే 'కాంచన 4'లో దెయ్యంగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# అనుష్కకి షాకిచ్చిన 'ఘాటి'.. మొదటిరోజే దారుణమైన కలెక్షన్లు

అనుష్క శెట్టి , విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటించిన ' ఘాటి ' చిత్రం శుక్రవారం (సెప్టెంబర్ 5) ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా తొలిరోజే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. . తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ చిత్రం ఆశించినంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో తొలిరోజే కలెక్షన్లలో గట్టి షాక్ తగిలింది. 'ఘాటి' చిత్రానికి తొలి రోజు కనీసం రూ.10కోట్ల కలెక్షన్లు వస్తాయని మేకర్స్ అంచనా వేయగా అవన్నీ తలక్రిందులయ్యాయి. కానీ ఇండియాలో కేవలం రూ.2కోట్ల నెట్ మాత్రమే వసూలైనట్లు సాక్‌నిల్ రిపోర్ట్ వెల్లడించింది. వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రం రూ.4కోట్ల గ్రాస్ మాత్రమే వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

అన్ని షోలలో 30.50 శాతం ఆక్యుపెన్సీతో బలమైన మార్క్ చూపించింది. ఇది ఈవెనింగ్, నైట్ షోలలో 35శాతం నమోదైంది. మరోవైపు విజయవాడలో 21.75శాతం ఆక్యుపెన్సీ కనిపించగా, బెంగళూరులో 11.75శాతం మాత్రమే నమోదైంది. ఇది చెన్నైలో 28శాతంగా నమోదైంది. మిగిలిన భాషల్లో 'ఘాటి'కి ప్రేక్షకులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. తెలుగు తప్ప మిగతా అన్ని భాషల్లోనూ తొలిరోజు పూర్ కలెక్షన్లు కనిపిస్తున్నాయి.

మేకర్స్ ఖర్చుకు వెనుకాడకుండా దీన్ని నిర్మించింది. మొత్తంగా చూసుకుంటే ఈ చిత్రానికి రూ.50 కోట్ల బడ్జెట్ అయింది. ఇక బిజినెస్



విషయానికొస్తే.. నైజాంలో రూ.8 కోట్లు, ఆంధ్రాలో రూ.10 కోట్లు, సీడెడ్‌లో రూ.5 కోట్లు కలుపుకొని తెలుగు రాష్ట్రాల్లో మొత్తం రూ.23 కోట్ల వ్యాపారం జరిగింది. తమిళనాడులో రూ.9 కోట్లు, కర్ణాటక, కేరళ కలిపి రూ.5కోట్లు, నార్త్‌లో రూ.5కోట్లు బిజినెస్ జరిగింది. ఓవర్సీస్‌కి మరో రూ.10కోట్లు వచ్చాయి. ఇలా ప్రపంచ వ్యాప్తంగా రూ.52 కోట్ల వరకు ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిందని ట్రేడ్ పండితులు తెలుపుతున్నారు. ఇలా వరల్డ్ వైడ్‌గా రూ.52 కోట్ల బిజినెస్ జరిగింది. దీంతో బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.55 కోట్ల నెట్, రూ.100 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ వర్గాలు విలువ కట్టాయి. అయితే 'ఘాటి'కి తొలిరోజు వచ్చిన కలెక్షన్లు చూస్తుంటే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ అవుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# హ్యాట్రిక్ కోసం పెద్ద ప్లానింగే!

తెలుగు సినిమా పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్లు కొడుతుండటంతో ఇతర భాషల హీరోలు సైతం ఇక్కడి సినిమాల్లో నటించేందుకు ఉత్సాహపడుతున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ ఇప్పటికే మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ వంటి చిత్రాల్లో నటించి తెలుగువాడిగా మారిపోయాడు. అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సైతం ఇక్కడి డైరెక్టర్లతో వరుస చిత్రాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్'తో హిట్టు కొట్టిన ధనుష్, ఇటీవలే శేఖర్ కమ్ముల డైరెక్షన్లో వచ్చిన 'కుబేర'తో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' మూవీలో నటిస్తోన్న ధనుష్ చేతిలో మరికొన్ని ప్రాజెక్టులు సైతం ఉన్నాయి. ఇంత బిజీలోనే ఆయన మరో తెలుగు డైరెక్టర్‌తో నటించేందుకు సిద్ధమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,